

## హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

| | | |
|---|---|---|
| 24 క్యారెట్లు | - 60,160 | ▲ 160 |
| 22 క్యారెట్లు | - 55,150 | ▲ 150 |
| కిలో వెండి | - 80,400 | ▲ 400 |

## ఉత్తమ్...మౌనముద్ర

(మొదటిపేజీ తరువాయి)

నేతలతో ఉత్తమ్ చర్చలు జరుపుతున్నారనీ, ఆయనకు ఎమ్మెల్యే టికెట్, ఆయన భార్య పద్మావతికి ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ఆ వర్గాలు పదే పదే లీకులు ఇస్తున్నాయి. ఏడేండ్లపాటు పీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా, ఎంపీగా ఉన్న ఆయనపై ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని హస్తం నేతలు తప్పుపడుతున్నారు. అతి త్వరలోనే సీబ్ల్యూసీ ఆహ్వానితులుగా నియమించడంతోపాటు ఏదో ఒక రాష్ట్రానికి స్వతంత్ర ఇంచార్జిగా ప్రమోషన్ ఇస్తారంటూ ఆయన అనుచరులు చెబుతున్నారు. ఉత్తమ్‌ను నమ్ముకుని చాలామంది నాయకులు ఉన్నారనీ, ఆయన తన భవిష్యత్తు చూసుకుంటే, తమ రాజకీయ భవిష్యత్తు నాశనమవుతుందని ఆందోళన చెందుతున్నారు. పార్టీ మారుతున్నారంటూ సోషల్‌మీడియాలో కొనసాగుతున్న ప్రచారాన్ని ఉత్తమ్ ఖండించకపోవడంతో దీనికి మరింత బలం చేకూరుతున్నదని గాంధీభవన్ వర్గాలు అంటున్నాయి. ఆయన మౌనంగా ఉండటంతో ఉత్తమ్ నిజంగా పోతున్నారా? అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. రేవంత్‌రెడ్డి అధ్యక్షుడయ్యాక తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై అసంతృప్తితో ఉన్నట్టు కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. నల్లగొండలో బహిరంగ సభ నిర్వహిస్తామని రేవంత్ ప్రకటించిన వెంటనే తమతో సంప్రదించకుండానే ప్రకటించడం సరైందికాదని ఉత్తమ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. దీంతో రెండు వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి జోక్యం చేసుకుని ఇరువర్గాలతో సంప్రదించి ఎట్టకేలకు బహిరంగ సభ నిర్వహింపజేశారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక విషయంలోనూ వారిద్దరి మధ్య కొన్ని అభిప్రాయభేదాలు తలెత్తినట్టు తెలిసింది. ఆయా నియోజకవర్గాల్లో తన అనుచరులను ఉత్తమ్‌కు వ్యతిరేకంగా రేవంత్ ప్రోత్సహిస్తున్నారనే టాక్ వినబడుతున్నది. ఈ క్రమంలో పాత నాయకులకు అన్యాయం జరుగుతుందని ఉత్తమ్ వర్గీయులు అంటున్నారు. రేవంత్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన సమయం ఇవ్వరనీ, ఫోన్లు చేసినా ఎత్తరనే విమర్శలున్నాయి. ఏదైనా బాధలు చెప్పుకుందామన్నా సమయం ఇవ్వరనీ, ఇప్పటికీ ఆయన చుట్టూ కంచెలాగా కొంత మంది ఉంటారనీ, దాన్ని ఛేదించుకుని ఆయన దగ్గరకు చేరుకోవడం సాధ్యం కావడం లేదని గాంధీభవన్‌లో నాయకులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతున్నట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. అయినప్పటికీ ఉత్తమ్ పార్టీ మారేంత బలహీనమైన నేత కాదనీ, ఆయనకు ఏఐసీసీ స్థాయిలో పదవి ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇదంతా కాంగ్రెస్‌లో చిచ్చు పెట్టేందుకు బీఆర్ఎస్ చేస్తున్న కుట్ర అని కాంగ్రెస్‌లోని సీనియర్లు కొట్టేస్తున్నారు.

## సేవా భారతీకి ఎస్‌బీఐ కంప్యూటర్ల విరాళం




**హైదరాబాద్:** కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా ఎస్‌బీఐ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సికింద్రాబాద్ బాగు చేసిన 20 పాత కంప్యూటర్లను సేవా భారతీ సంస్థకు అందించింది. వీటిని ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ నెట్‌వర్క్-1 హైదరాబాద్ మంజూ శర్మ సేవా భారతీ తెలంగాణ డైరెక్టర్ కుల్దీప్ సక్సేనాకు అందజేశారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డి సస్పెండ్

- వారం రోజుల్లో వివరణ ఇవ్వాలి : బీజేపీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యాదాద్రి భువనగిరి జిల్లా నేత జిట్టా బాలకృష్ణారెడ్డిని ఆ పార్టీ సస్పెండ్ చేసింది. బుధవారం ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి, క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినందుకే జిట్టా పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసినట్టు తెలిపారు.

# అవిశ్వాసానికి ఓకే

(మొదటిపేజీ తరువాయి)

ఉంది' అని రాసివున్న ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు రాజస్థాన్‌కు చెందిన బీజేపీ ఎంపీలు లేచి అశోక్ గెహ్లోత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎరుపు డైరీని ప్రదర్శించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన కొందరు బీజేపీ ఎంపీలు కూడా నినాదాలు చేయడం కన్పించింది. సభలో గందరగోళం చెలరేగడంతో స్పీకర్ సభను 40 నిమిషాల పాటు వాయిదా వేశారు. తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ "లోక్‌సభలో తనకున్న బలం ఏమిటో ఇండియా కూటమికి తెలుసు.

కానీ ఇది కేవలం బలపరీక్షకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. న్యాయం కోసం చేస్తున్న ప్రయత్నం. మణిపూర్ ప్రజలకు ప్రధాని మోడీ నుంచి ఒక సందేశం వెళ్లాలి. మణిపూర్‌ని ప్రభుత్వం విస్మరిస్తోంది. కాని ఈ విషాద సమయంలో ఇండియా కూటమి అక్కడి ప్రజలకు అండగా నిలుస్తుంది. మేం వారి హక్కుల కోసం పార్లమెంటు లోపల పోరాడుతున్నాం. ఇప్పుడు ఈ వ్యవహారం కేవలం మణిపూర్‌కే పరిమితం కాలేదు. దేశం యావత్తూ ప్రధాని ప్రకటన కోసం ఎదురు చూస్తోంది. దేశ భద్రత, సమగ్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని పార్లమెంటులో జాతిని ఉద్దేశించి ప్రసంగించాలి" అని డిమాండ్ చేశారు.

### నోటీసుకు అనుమతి

వాయిదా అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి సమావేశమైన వెంటనే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు గొగోయ్‌ని స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. దీంతో ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానానికి ఎంతమంది మద్దతు ఇస్తున్నారని స్పీకర్ సభ్యులను అడిగారు. కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు తమ మద్దతు ప్రకటిస్తూ లేచి నిలుచున్నారు. చర్చకు అవసరమైన మద్దతు లభించడంతో తీర్మానాన్ని స్పీకర్ అనుమతించారు. దీనిపై అన్ని పక్షాలతో చర్చించిన తర్వాత సమయం, తేదీ నిర్ణయిస్తామని ప్రకటించారు. సభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశంలో తీర్మానంపై ఎప్పుడు చర్చ ప్రారంభించాలో, చర్చలో ఏ పార్టీకి ఎంత సమయం ఇవ్వాలో నిర్ణయిస్తారు. చర్చ ముగిసిన తర్వాత ప్రధాని మోడీ సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. 2018 జూలై 20న మోడీ ప్రభుత్వంపై మొట్టమొదటి సారిగా తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టింది. 126 మంది సభ్యులు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా 325 మంది వ్యతిరేకించడంతో ప్రభుత్వం గట్టెక్కింది. ఆ తరువాత మళ్లీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం అవిశ్వాసాన్ని ఎదుర్కోబోతోంది.

### కొనసాగిన ఆందోళన

మణిపూర్ హింసపై పార్లమెంట్ ఉభయసభల్లో ప్రతిపక్షాల ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. మరోవైపు దీనికి ప్రతిగా అధికారపక్షం సైతం ఆందోళన కొనసాగించింది. దీంతో ఉభయ సభలలో వాయిదాల పర్వం కొనసాగింది. కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ ఉభయసభలలో సభ్యులంతా మౌనం పాటించారు. లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు అనుమతించిన తర్వాత అధికార, ప్రతిపక్ష సభ్యులు మళ్లీ ఆందోళనకు దిగారు. దీంతో సభ మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. ఆ తర్వాత అటవీ సంరక్షణ సవరణ బిల్లు సహా పలు బిల్లులను ఆమోదించారు. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు.

### రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్

అటు రాజ్యసభలోనూ ప్రతిపక్షాలు మణిపూర్ అంశాన్ని లేవనెత్తగా వారి ఆందోళన మధ్యే కొద్దిసేపు సభా కార్యకలాపాలు కొనసాగించారు. ఆ తరువాత ప్రతిపక్ష సభ్యులకు పోటీగా అధికారపక్ష సభ్యులు కూడా నినాదాలు చేశారు. దీంతో ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకూ వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతున్న సమయంలో మైక్ కట్ చేయడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తన ఆత్మాభిమానాన్ని సవాలు చేయడమేనని చెప్పారు. ఛైర్మెన్ అనుమతితో మాట్లాడుతున్నప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనని అన్నారు. పలు అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నానని చెప్పారు. '267వ నిబంధన కింద 50 మంది సభ్యులు నోటీసులు ఇచ్చినప్పటికీ పార్లమెంటులో మాట్లాడేందుకు నాకు అవకాశం రాలేదు. కనీసం నేను మాట్లాడేటప్పుడైనా అది పూర్తి కాకుండానే మైక్‌ను ఆఫ్ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తోందని అనుకుంటే అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అని అన్నారు. ఖర్గేకు మద్దతుగా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు. దీంతో అధికార పార్టీ సభ్యులు కూడా 'మోడీ మోడీ' అంటూ ప్రతి నినాదాలు చేయడంతో సభ మొత్తం గందరగోళంగా మారింది.సభను క్రమ పద్ధతిలోకి తీసుకురావా లని ఛైర్మన్ కోరినప్పటికీ సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. హిమాచల్ ప్రదేశ్‌కు సంబంధించిన బిల్లును ఆమోదించిన అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు.

### విప్ జారీ చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్

ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ ఎంపీలందరికీ విప్ జారీ చేశాయి. ఎంపీలందరూ 26, 27, 28 తేదీల్లో సభకు హాజరై బిల్లుపై ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు.

### అవిశ్వాస తీర్మానం అంటే....

నిజానికి రాజ్యాంగంలో అవిశ్వాస తీర్మానం ప్రస్తావనే లేదు. కానీ, ఆర్టికల్ 118 ప్రకారం ప్రతి సభ సొంతగా విధానాన్ని రూపొందించుకోవచ్చు. రూల్ 198 ప్రకారం ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి సభ్యులు స్పీకర్‌కు నోటీసు ఇవ్వవచ్చు.

### అనుమతి ఇలా...

అవిశ్వాస తీర్మానానికి సభాపతి అనుమతి లభించాలంటే ముందుగా ఎవరైనా సభ్యుడు లోక్‌సభ స్పీకర్‌కు లిఖితపూర్వకంగా నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. కనీసం 50 మంది సభ్యుల మద్దతు ఉన్నప్పుడే ఈ తీర్మానాన్ని చర్చకు అనుమతిస్తారు. అంటే అవిశ్వాస తీర్మానంపై కనీసం 50 మంది ఎంపీలు సంతకం చేయాలి. లోక్‌సభ స్పీకర్ ఆమోదం పొందిన తర్వాత 10 రోజుల్లో దానిపై చర్చ జరుగుతుంది. చర్చ అనంతరం స్పీకర్ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహిస్తారు. లేదా ప్రత్యేక పరిస్థితులలో ఆయన నిర్ణయం తీసుకోవచ్చు.

## ఏ ప్రధానిపై ఎన్నిసార్లు?

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానాలు ప్రతిపాదించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొదటి తీర్మానాన్ని, నరసింహారావు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండో తీర్మానాన్ని వాజ్‌పేయి ప్రవేశపెట్టారు. 2003లో సోనియా గాంధీ కూడా 'అవిశ్వాస తీర్మానం' ప్రవేశపెట్టారు. ఇప్పుడు మోడీపై రెండో సారి 'అవిశ్వాస తీర్మానం' ప్రవేశపెట్టనున్నారు.

# కితాబులు సరే...సిబ్బంది ఏరి?

(మొదటిపేజీ తరువాయి)

దళాల పరిస్థితిని గురించి వింటే ఎవరికైనా ఆందోళన కలగక మానదు. ఎముకలు కొరికే చలిలో, ప్రతికూల వాతావరణంలో సైనికులు కంటికి రెప్పలా దేశాన్ని కాపు కాస్తుంటేనే మనం ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప వారి అవసరాలను పాలకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. సైన్యం, నౌకాదళం, వైమానిక దళంలో ఖాళీగా ఉన్న 11 వేల పైచిలుకు మేజర్, కెప్టెన్ వంటి యువ అధికారుల పోస్టులే త్రివిధ దళాల పట్ల ప్రభుత్వ ఉదాశీనతకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం భారత సాయుధ దళాలలో మేజర్, కెప్టెన్ సహా 11,266 ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2022లో ఖాళీగా ఉన్న 9,797 పోస్టులు ఆ తర్వాత మరింత పెరిగాయి. అధికారుల కొరత సాయుధ దళాలలోని మూడు విభాగాలనూ ఇబ్బంది పెడుతోందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ అంగీకరించారు. అయినప్పటికీ ప్రస్తుత సిబ్బంది అవసరాలకు సరిపోతారని చెప్పుకొచ్చారు. సైనిక దళంలో 2,094 మేజర్ ర్యాంక్ పోస్టులు, 4,734 కెప్టెన్ ర్యాంక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నౌకాదళంలో 2,617 లెఫ్టినెంట్ కమాండర్, ఆ కింది స్థాయి పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ఇక వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్ ర్యాంక్ కలిగిన 881 పోస్టులు, ఫ్లైట్ లెఫ్టినెంట్ ర్యాంక్ కలిగిన 940 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

### వైద్య సిబ్బంది కూడా...

కేవలం మేజర్, కెప్టెన్ ర్యాంక్ అధికారుల పోస్టులే కాదు...వైద్య సిబ్బంది పోస్టులు కూడా ఖాళీగానే ఉన్నాయని మంత్రివర్యులు అంగీకరించారు. త్రివిధ దళాలలో 630 మంది వైద్యులు, 73 మంది దంత వైద్యులు, 701 మంది నర్సులను నియమించాల్సి ఉందని ఆయన తెలిపారు. వీటిలో సైన్యంలోనే అధిక ఖాళీలు ఉన్నాయి. ఆ దళంలో 598 మంది వైద్యులు, 56 మంది దంత వైద్యులు, 528 మంది నర్సుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. నౌకాదళానికి 20 మంది వైద్యులు, 11 మంది దంత వైద్యులు, 86 మంది నర్సుల అవసరం ఉంది. ఇక వైమానిక దళంలో 12 మంది వైద్యులు, ఆరుగురు దంత వైద్యులు, 87 మంది నర్సులను నియమించాల్సి ఉంది.

### కారణం ఏమిటి?

కోవిడ్ సమయంలో నియామకాలు తగ్గడమే సిబ్బంది కొరతకు కారణమని మంత్రి అజయ్ భట్ చెబుతున్నారు. మరోవైపు షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ద్వారా సహాయ సిబ్బంది నియామకాలు తగ్గిపోయాయని రక్షణ శాఖ అంటోంది. వాస్తవానికి సైన్యంలో అధికారుల నియామకాలను వేర్వేరు మార్గాల ద్వారా చేపడతారు. వీటిలో ఎస్ఎస్‌సీ ఒకటి. అక్కడ 11 నెలల పాటు శిక్షణ తీసుకున్న సిబ్బంది ఆఫీసర్ కేడర్‌లో చేరతారు. అనంతరం 10-14 సంవత్సరాలు సేవలు అందిస్తారు. సిబ్బంది కొరతపై లెఫ్టినెంట్ జనరల్ రామేశ్వర్ యాదవ్ వివరణ ఇస్తూ 'సర్వీసు నిబంధనలు కఠినంగా ఉంటాయి. ప్రతిరోజూ ప్రాణాలకు ప్రమాదమే. సైన్యంలో వేతనాలు, ప్రోత్సాహకాలు, పదోన్నతులకు అవకాశాలు వంటివి సివిల్ సర్వీసులలో మాదిరిగా ఆకర్షణీయంగా ఉండవు. ఇంకో విషయమేమంటే కార్పొరేట్ రంగంలో ఆకర్షణీయమైన జీతాలు, ప్యాకేజీలు లభిస్తాయి. సిబ్బంది కొరతకు ఇవే ప్రధాన కారణాలు' అని తెలిపారు. కాగా కొరతను అధిగమించేందుకు ప్రత్యేకమైన వ్యూహాలు ఏమైనా ఉన్నాయా అని మంత్రి భట్‌ను ప్రశ్నించగా అలాంటివేమీ లేవని బదులిచ్చారు. యూనిట్లలో కొరతను అధిగమించేందుకు కేంద్ర కార్యాలయాలలో పని చేసే స్టాఫ్ ఆఫీసర్ల నియామకాలను తగ్గించాలని సైన్యం యోచిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని రక్షణ శాఖ వివరణ ఇచ్చింది.

అధికారిక సమాచారం ప్రకారం 2022 నుండి ఇప్పటి వరకూ కేవలం 57 మంది మహిళా కేడెట్లను మాత్రమే నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ) పరీక్ష ద్వారా నియమించారు. ఈ పరీక్షను యూపీఎస్‌సీ నిర్వహిస్తుంది. మహిళా కేడెట్ల నియామకం విషయంలో హర్యానా (19 మంది) మొదటి స్థానంలో ఉంది. తర్వాతి స్థానం ఉత్తరప్రదేశ్‌ది (12 మంది). ఎన్డీఏలో ఖాళీగా ఉన్న మొత్తం 57 మహిళా కేడెట్ల పోస్టులూ భర్తీ అయ్యాయని రక్షణ శాఖ తెలిపింది.

## కార్గిల్ వీరులకు జాతి ఘన నివాళి

**న్యూఢిల్లీ :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జాతి యావత్తూ అమర జవానుల త్యాగాలను స్మరించుకొని వారికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో శత్రు సైనికులతో వీరోచితంగా పోరాడి ద్రాస్, కార్గిల్, బటాలిక్ సెక్టార్లలో వారిని మట్టి కరిపించి, రణభూమిలో అశువులు బాసిన సాయుధ దళాల సైనికులకు నివాళి అర్పించింది. కార్గిల్ విజయ్ దివస్ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సైనిక దళాలు లామోచన్ (ద్రాస్)లో కార్యక్రమాన్ని నిర్వహించాయి. దీనికి హాజరైన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళి అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. దేశ గౌరవాన్ని కాపాడేందుకు నియంత్రణ రేఖను దాటడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఇందుకు ప్రజల మద్దతు కూడా అవసరమని కోరారు.

## అటవీ సంరక్షణ బిల్లు ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

లోక్‌సభలో అటవీ సంరక్షణ సవరణ బిల్లు ఆమోదం పొందింది. బుధవారం లోక్‌సభలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అటవీ సంరక్షణ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై బీజేపీ ఎంపీలు దియా కుమారి, రాజు బిస్తా, వైసీపీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శివసేన (షిండే) ఎంపీ భావన గావాలి మాత్రమే పాల్గొన్నారు. దీనిపై కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమాధానం చెప్పారు. అనంతరం మళ్లీ బీజేడీ ఎంపీ భర్తృహరి మహతాబ్, బీఎస్పీ ఎంపీలు రితీష్ పాండే, రాం శిరోమని వర్మ ఒక్కో నిమిషం మాట్లాడారు. అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. బిల్లుపై చర్చ జరిగే సందర్భంలో ఆర్ఎస్పీ ఎంపీ ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ జోక్యం చేసుకొని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. అవిశ్వాస తీర్మానం పెండింగ్‌లో ఉన్నప్పుడు ఎటువంటి ప్రభుత్వ విధానపరమైన అంశాలపై సభలో చర్చ జరగ కూడదని అన్నారు. ప్రస్తుతం అవిశ్వాస తీర్మానం స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉందని, అటువంటప్పుడు విధానపరమైన అటవీ సంరక్షణ బిల్లుపై ఎలా చర్చ నడుపుతారని ప్రశ్నించారు.ఈ బిల్లులో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులను త్వరితగతిన చేపట్టేందుకు, చట్టం పరిధిలోని భూములను మినహాయించాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. రైల్వే ట్రాక్, ప్రభుత్వం నిర్వహించే పబ్లిక్ రోడ్డు పక్కన ఉన్న 0.1 హెక్టార్ల వరకు అడవులను తొలగించడానికి ముందస్తు అటవీ క్లియరెన్స్ అవసరాన్ని మినహాయించాలని సవరణ ప్రతిపాదిస్తుంది.

**ADROIT INFOTECH LIMITED**
(CIN:L72300TG1990PLC011129)
REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel:+91-40-2355 2284/85/86 ,Fax:+91-40-2355 2283, E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

**ప్రకటన**

సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), 2015లోని నిబంధన 47 మరియు దీనితో పాటుగా చదవదగిన రెగ్యులేషన్ 29 ప్రకారం, సవరించబడిన విధంగా, ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క సమావేశం సోమవారం, 7 ఆగస్టు, 2023, సాయంత్రం గం.5-00 కు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద నిర్వహించబడును, దీనిలో భాగంగా 30 జూన్,2023తో ముగిసిన కంపెనీ యొక్క త్రైమాసిక ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటుగా రికార్డుపై తీసుకోవడం జరుగుతుంది మరియు ఆమోదించబడును.
ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.adroitinfotech.com వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ వద్ద అందుబాటులో ఉంటుంది.

బోర్డు ఆదేశాల మేరకు
For Adroit Infotech Limited
సం/-
పియూష్ ప్రజాపతి
కంపెనీ సెక్రెటరీ& కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: హైదరాబాద్
తేది: 25-07-2023

# వానొచ్చే..వరదొచ్చే

నవతెలంగాణ- మొఫసిల్ యంత్రాంగం

రాష్ట్రంలో వర్షాలు ఎడతెరిపివ్వకుండా దంచికొడుతున్నాయి.. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండి అలుగు పారుతున్నాయి. నదులు, ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. వాగులు ఉరకలేస్తున్నాయి. కొన్నిచోట్ల పంట పొలాలు, గ్రామాల రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. పైర్లు నీట మునిగి మురిగిపోతున్నాయి. వరదలతో మారుమూల గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇండ్లల్లోకి మురుగు నీరు చేరింది. కొన్ని గ్రామాల నుంచి బయటకు రావాలంటే ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను దాటాల్సి ఉంది. ఈ క్రమంలో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని వాగులను దాటుతున్నారు. సిద్దిపేట జిల్లాలో బుధవారం ఇలాంటి ఘటనే జరిగింది. ఓ వ్యక్తి చనిపోతే.. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటి అవతల ఉన్న శ్మశాన వాటికలో దహన సంస్కారాలు చేయాల్సి వచ్చింది. భద్రాద్రిలో గోదావరి ప్రమాద హెచ్చరిక జారీ అయింది.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయమాయ్యాయి. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఏజెన్సీల్లో కొన్ని గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. గోదావరి నది, కిన్నెరసాని ప్రాజెక్టు పరివాహక ప్రాంతాల ప్రజలను మైదాన ప్రాంతాలకు తరలించారు. ఖమ్మం నగరంలోని మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వైరా, పాలేరు రిజర్వాయర్లు అలుగు పోస్తున్నాయి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుధవారం ఉదయం 5గంటలకు 39.5 అడుగులు ఉన్న గోదారి క్రమేపీ పెరుగుతూ సాయంత్రం 6 గంటలకు 46.2 అడుగులకు చేరింది. రాత్రి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారుల అంచనా. ప్రస్తుతానికి మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. పట్టణంలోని అశోక్‌నగర్ కొత్త కాలనీ కరకట్ట ప్రాంతంలో సుమారు 50 ఇండ్లు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఆ ఇండ్ల వారిని రెవెన్యూ, పంచాయతీ అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. రామాలయ ప్రాంతంలో స్లూయిజులు వద్ద మోటర్లు పూర్తిస్థాయిలో పని చేయకపోవడం వల్ల పరిసర ప్రాంతం, అన్నదాన సత్రం మొత్తం వరద నీటిలో చిక్కుకుంది. ఇప్పటికే ఈ నెలలో మూడుసార్లు అధికారుల నిర్లక్ష్యంతో వరద నీటితో సర్వం కోల్పోయిన వ్యాపారస్తులకు మరోసారి ముప్పు తప్పని పరిస్థితి నెలకొన్నది. కొత్త కాలనీలోని కరకట్ట ప్రాంతం మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఇటు గోదారి ఉగ్రరూపం.. అటు శబరి నది ఉప్పొంగి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలవరం ముంపు మండలాలైన చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండలాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఇప్పటికే వీఆర్ పురం, చింతూరు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు మండలంలోని అనేక గ్రామాలను శబరి ముంపుకి గురయ్యాయి. ఏజెన్సీ వ్యాప్తంగా అనేక గ్రామాలకు రాకపోకలు ఇప్పటికే నిలిచిపోయాయి. పోలవరం వద్ద కాపర్ డాం గేట్లు పూర్తిగా ఎత్తకపోవడం వల్ల ముంపు మండలాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే నెలలో వరదలతో సర్వం కోల్పోయిన బాధితులు మరోసారి గోదారమ్మ ఉగ్రరూపానికి బలయ్యారు. గోదావరి పరివాహక మండలాలైన భద్రాచలం, బూర్గంపాడు, మణుగూరు, అశ్వాపురం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.పాల్వంచ కిన్నెరసాని 10 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి సామర్థ్యం 407 అడుగులు కాగా ప్రస్తుతం 405.80 అడుగులు నీరు చేరింది. పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక చేశారు. కొత్తగూడెం, కిష్టారం, సత్తుపల్లి, మణుగూరు ఓసీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని అధికారులు తెలిపారు. మణుగూరులో కట్ట వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 15 గేట్లు పూర్తి స్థాయిలో ఎత్తి 11,5956 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టును ప్రస్తుత హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సందర్శించి వరద ఉధృతిని పర్యవేక్షించారు. భద్రాచలం - పర్ణశాల మధ్య రోడ్డుపై రాకపోకలు నిలిచాయి.యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి బ్రిడ్జి వద్ద మూసీనది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో బీబీనగర్ - పోచంపల్లికి రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. భువనగిరి రూరల్ సిఐ సత్యనారాయణ, బీబీనగర్ ఎస్‌ఐ యుగేందర్ గౌడ్, పరిశీలించి బ్రిడ్జి వద్ద సిబ్బందిని కాపలా పెట్టారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మోస్తారు వర్షపాతం నమోదైంది. పలు చోట్ల భారీ వర్షం కురిసింది. నార్సింగ్ మున్సిపాలిటీలోని గౌలిదొడ్డి గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న భారీ చెట్టు కూలిపోయింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బుద్వేల్ భగవత్‌గూడాలో ఓ వృద్ధురాలి ఇల్లు కూలిపోయింది.రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు అత్యధిక వర్షపాతం నమోదైంది. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో ఓ మోస్తారు వర్షపాతం నమోదైంది. శ్రీపాద ఎల్లంపలి ప్రాజెక్టు 11గేట్లు ఎత్తి 81,137 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దిగువమానేరు ప్రాజెక్టులోకి మోయతుమ్మెద వాగు నుంచి వరద కొనసాగుతోంది. శ్రీరాజరాజేశ్వర (మధ్యమానేరు) ప్రాజెక్టులోకి ఎగువ నుంచి మానేరు, మూల వాగు ద్వారా 9వేల క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 2గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు.

### గుంతలమయమైన రోడ్లు

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని అభ్యుదయం కాలనీ జలమయమైంది. రోడ్లు నడవడానికి వీలు లేకుండా గుంతలు పడ్డాయి మంగపేట మండలంలో అబ్బాయిగూడెం ప్రధాన రోడ్డు కొట్టుకుపోయింది. శనిగకుంటకు వెళ్లే దారిలోని పెద్ద ఒర్రె పొంగిపొర్లుతూ రాకపోకలు నిలిచిపోయాయి. తిమ్మంపేట పెద్ద చెరువు, రామచంద్రునిపేట ఊర చెరువు, మంగపేట ఊర చెరువు, చెరుపల్లి చెరువులు మత్తళ్లు పడేందుకు సిద్ధంగా ఉన్నాయి. గౌరారం వాగు, కమలాపురం ఎర్రవాగు, మల్లూరు వాగు, రాజుపేట ముసలమ్మ వాగులు పొంగిపొర్లుతున్నాయి. మేడిగడ్డ, లక్ష్మీబ్యారేజి, తుపాకులగూడెం బ్యారేజ్ గేట్లను అధికారులు ఎత్తారు. రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద వరదనీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడూ పరిశీలిస్తున్నారు. హనుమకొండ జిల్లా చౌరస్తా మొత్తం జలమయమైంది. ఆత్మకూర్ మండలంలో పత్తి పంటలు నీటిలో మునిగిపోగాయి. చలి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల వారిని మైదాన ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కటాక్షపూర్ మత్తడితో రాకపోకలకు అంతరాయమేర్పడింది. కాజీపేట మండలం సోమిడి ప్రగతినగర్ కాలనీలో యాట హర్షవర్ధన్‌రెడ్డి ఇంటిపై పిడుగు పడటంతో ఎలక్ట్రికల్ వస్తువులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. శాయంపేటమండలంలో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టు అలుగు పోస్తుంది. వరదతో సాగు భూముల్లో ఇసుక మేటలు వేశాయి. నారాయణపురం క్రాస్ రోడ్ నుంచి జామాల్ పురం గ్రామానికి వెళ్లే రోడ్డు వరద నీటితో గండిపడింది. వరంగల్ జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో మోకాళ్ళ లోతు నీళ్లు చేరాయి. కల్లెడ ఆకేరు వాగు పాత బ్రిడ్జి సమీపంలో ఉన్న 120 ఏళ్ల చరిత్ర కలిగిన మర్రి చెట్టు(దెయ్యాల మర్రి) నేలమట్టమయింది. మానుకోట జిల్లా మున్నేరు, ఆకేరు, పాలేరు వాగులు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. కేసముద్రం గూడూరు వెళ్లే రహదారులు అర్పణ పెల్లి వాగు పొంగిపోయి రాకపోకలు రద్దయ్యాయి. బ్రిడ్జిపై నుంచి భారీగా నీరు ప్రవహిస్తోంది. మానుకోట-వరంగల్‌కు రహదారులు బంద్ అయ్యాయి. మానుకోట పట్టణంలో జూనియర్ కళాశాల ఎదురుగా డీఎస్పీ కార్యాలయం వద్ద మురికి కాలువ పొంగి పొర్లి ప్రవహించడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.

### మూసీకి పోటెత్తిన వరద
### 7 గేట్లు ఎత్తి 13,308 క్యూసెక్కుల నీరు విడుదల

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద ప్రాజెక్టు అయిన మూసీ రిజర్వాయర్‌కు వరద పోటెత్తడంతో బుధవారం ప్రాజెక్టు 7 క్రస్ట్ గేట్లను మూడు అడుగుల ఎత్తు మేర ఎత్తి దిగువకు 13,308 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి 10,354 వరద నీరు వచ్చి చేరుతోందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా, ప్రస్తుతం 642.10 అడుగుల వద్దకు చేరుకుంది. పూర్తిస్థాయి సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3.72 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా 282 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు 7 గేట్లను ఒకేసారి మూడు అడుగుల ఎత్తు లేపడంతో దిగివ మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మూసీ గేట్లు ఎత్తడంతో పర్యాటకుల సందడి ఎక్కువైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండటంతో పరిస్థితిని ఎప్పటికప్పుడూ సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజినీర్లు ఉదయ్‌కుమార్, మమత చెప్పారు.

### గండిపేట్ 2గేట్లు ఎత్తివేత
### జంట జలాశయాలకు భారీగా వరద నీరు

ఎగువ ప్రాంతాల నుంచి జంట జలాశయాలలోకి నీటి వరద ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి జంట జలాశయాల గేట్లను ఎత్తారు. బుధవారం రాజేంద్రనగర్ ప్రకాష్‌గౌడ్ అధికారులతో కలిసి ఉస్మాన్‌సాగర్ (గండిపేట్) రెండు గేట్లను ఎత్తారు. ఎగువ ప్రాంతాలైన తాండూర్, పరిగి వికారాబాద్, శంకర్‌పల్లి ప్రాంతాల నుంచి మూసీ ఉధృతంగా ప్రవహించడంతో గండిపేట చెరువు నీటిమట్టం పూర్తిగా నిండిందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం 208 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఇప్పటికే హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేశారు. వరద మరింత పెరిగితే ఉస్మాన్‌సాగర్ మరిన్ని గేట్లు తెరిచే అవకాశం ఉందన్నారు. గేట్లు ఎత్తడంతో మూసీకి దిగువన ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. మూసీ పరివాహ ప్రాంతాలకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## వచ్చే రెండ్రోజులు భారీ వర్షాలే

- పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ హెచ్చరికల జారీ
- హైదరాబాద్, చుట్టుపక్కల జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం
- భద్రాద్రి కొత్తగూడెంలో కుండపోత
- 29.02 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు
- ఈ ఏడాది ఇదే అత్యధికం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పలు జిల్లాల్లో వచ్చే రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నిర్మల్, రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేశారు. ఈ జిల్లాలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అదే సమయంలో గంటలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా మధ్య ప్రాంతాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతున్నదనీ, నెమ్మదిగా కదులుతూ అది తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు.

రాష్ట్రం మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతుండటంతో రాబోయే మూడు రోజులు ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు, కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుండపోత వర్షం కురిసింది. బుధవారం రాత్రి 11 గంటల వరకు 29.02 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ ఏడాది రాష్ట్రంలో ఇదే రికార్డు. భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, ములుగు, ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో 33 చోట్ల అత్యంత భారీ వర్షాలు పడ్డాయి. అక్కడ 12 సెంటీమీటర్లకుపైనే వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో బుధవారం రాత్రి 11 గంటల వరకు 908 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు కాగా, 135 ప్రాంతాల్లో భారీ, 414 ప్రాంతాల్లో మోస్తరు వానలు పడ్డాయి.

**అత్యధిక వర్షపాతం నమోదైన జిల్లాలు**
**(బుధవారం రాత్రి 10 గంటల వరకు)**

| | |
|---|---|
| కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం) | 29.02 సెంటీమీటర్లు |
| కొత్తగూడెం(భద్రాద్రి కొత్తగూడెం) | 21.73 సెంటీమీటర్లు |
| కల్లెడ(వరంగల్) | 19.03 సెంటీమీటర్లు |
| సుజాతనగర్(భద్రాద్రి కొత్తగూడెం) | 17.45 సెంటీమీటర్లు |
| లక్ష్మీదేవిపల్లి (భద్రాద్రి కొత్తగూడెం) | 17.15 సెంటీమీటర్లు |
| కారేపల్లి(ఖమ్మం) | 15.25 సెంటీమీటర్లు |
| ఏడూళ్ల బయ్యారం (భద్రాద్రి కొత్తగూడెం) | 15.20 సెంటీమీటర్లు |

**SRI INDU Institute of Engg. & Tech.**
(Autonomous Institution)
College Code INDI
Estd. 2007
Accredited by NAAC A+ Grade | Recognized under 2(f) of UGC Act 1956. | A Non Minority Institution
Approved by AICTE, New Delhi. | Affiliated to JNTUH, Hyderabad.
Main Road, Sheriguda (V), Ibrahimpatnam (M), R. R. Dist. | Ph: 9347187999, 9640590999.

**ADMISSION NOTIFICATION For I B.Tech Management Quota (B Category Seats)**

Applications are invited for Management (Category B) Seats for the academic year 2023-24.

| Course | CIVIL | ECE | CSE | CSE-AI&ML | CSE-CS | CSE-IOT | CSE-DS | AI & DS |
|---|---|---|---|---|---|---|---|---|
| Category 'B' Seats | 09 | 18 | 54 | 36 | 09 | 18 | 27 | 09 |

The application form and instructions to the candidates are available on institute's Website - **www.siiet.ac.in**. Candidates are required to submit the application form along with all supporting documents in person. The application fee for registration is **Rs. 1000/-** (Non-refundable). The last date for submission of filled-in application along with documents is **3.00 pm** of **01.08.2023** (Tuesday). The seats will be filled as per the Guidelines of State Council of Higher Education, Government of Telangana. The tuition fee payable is **Rs. 95,000/-** per annum. For updates on the admission process the applicants are advised to regularly visit the college website www.siiet.ac.in.

Dated 27.07.2023 Sd/- Principal

**MIC ELECTRONICS LIMITED**
CIN: L31909TG1988PLC008652
Regd. Off: Plot No. 192/B, Phase-II, IDA, Cherlapally, Rangareddi, Hyderabad, Telangana - 500051.
Ph: +91 40 27122222; +91 40 27133333 Website: www.mic.co.in, Email id: cs@mic.co.in

**35వ ఏజిఎం మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన**

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం. 192/బి, ఫేజ్-2, ఐడిఏ, చెర్లపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500051 వద్ద కంపెనీ యొక్క సభ్యుల ముప్పై ఐదవ (35వ) వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం, 18 ఆగస్టు, 2023న ఉ.11.00గం.లకు నిర్వహించబడును.
35వ ఏజిఎం నోటీసుతోసహా ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను ఎంసిఏ సర్క్యులర్స్ మరియు సెబీ సర్క్యులర్స్‌ను అనుసరించి కంపెనీస్ రిజిస్ట్రార్ & షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ), మెసర్స్ వెంచర్ క్యాపిటల్ & కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఇమెయిల్ ఐడిలను నమోదుచేసిన వాటాదారులందరికీ పంపబడినవి, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు 35వ వార్షిక రిపోర్టుతోసహా నోటీసు యొక్క భౌతిక కాపీని కంపెనీ యొక్క సభ్యులకు తెలియజేయబడినవి.
కంపెనీ యొక్క 35వ ఏజిఎం నిమిత్తం కంపెనీ యొక్క సభ్యుల రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ పుస్తకాలు శనివారం, 12 ఆగష్టు, 2023 నుండి
శుక్రవారం, 18 ఆగష్టు, 2023 వరకు (రెండురోజులతోకలిపి) మూసివేయబడును.
సదరు వార్షిక రిపోర్టు యొక్క ఫిజికల్ కాపీలను స్వీకరించుటకు ఉద్దేశిస్తున్న వారు కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద సెక్రెటేరియల్ డిపార్ట్‌మెంట్‌కు వ్రాయవచ్చును.
కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 ప్రకారం, www.evotingindia.com (ఇవిఎస్ఎన్: 230722002) ద్వారా నోటీసులో పేర్కొన్నట్లుగా అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటును వినియోగించు సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. కంపెనీల చట్టం, 2013లోని నియమాలు & అందులో ఇవ్వబడిన రూల్స్ ప్రకారం అవసరమైన వివరాలు దిగువ ఇవ్వబడినవి.
1) ఇ-ఓటింగ్ 15 ఆగష్టు, 2023 (ఉ.09.00గం.లకు) ప్రారంభై మరియు 17 ఆగష్టు, 2023 (సా.5.00గం.లకు) ముగియును. ఇ-ఓటింగ్ మోడ్యూల్ ఆ తరువాత సిడిఎస్ఎల్‌చే డిసబుల్ చేయబడును. ఇఓటింగ్ వ్యవధి సమయంలో, కటాఫ్ తేది (అనగా శుక్రవారం, 11 ఆగష్టు, 2023) నాటికి భౌతిక విధానంలో లేదా డిమెటీరియలైజ్డ్ విధానంలో వాటాలను కలిగియున్న కంపెనీ యొక్క సభ్యులు, ఎలక్ట్రానికల్లీ వారి ఓటును ఉపయోగించుటకు అర్హులు. వాటాదారులు ఒక్కసారి తీర్మానంపై ఓటును వినియోగిస్తే, తరువాత దానిని మార్చుటకు అనుమతి ఉండదు.
2) ఇ-ఓటింగ్ నిర్వహణ/ సూపర్‌వైజింగ్ కొరకు స్క్రూటినైజర్‌గా శ్రీ.వై.రవి ప్రసాద రెడ్డి, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఆర్‌పిఆర్ & అసోసియేట్స్ వారు నియమించబడ్డారు.
3) 35వ ఏజిఎం నోటీసు మరియు 35వ వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.mic.co.in లో అందుబాటులో ఉంది.
4) ఇ-ఓటింగ్ ప్రొసిజర్‌కు సంబంధించి ఏవేని ప్రశ్నలు లేదా సాధకబాధకల కొరకు వాటాదారులు దిగువ వారిని సంప్రదించవచ్చు.
ఏ. మెసర్స్ వెంచర్ క్యాపిటల్ మరియు కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.4-50/పి-2/57/4ఎఫ్ & 5ఎఫ్, ప్లాట్ నెం.57,
4వ & 5వ అంతస్తు, జయభేరి ఎన్‌క్లేవ్ ఫేజ్-2, గచ్చిబౌలి, హైదరాబాద్-500032; టెలి: 040-23818475; ఇమెయిల్ ఐడి: investor. relations@vccipl.com.
బి. మెసర్స్ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్): 17వ అంతస్తు, ఫిరోజ్ జీజీభాయ్ టవర్స్, దలాల్ స్ట్రీట్, ఫోర్ట్ ముంబయి-400001; టెలి: 022-22723333; హెల్ప్‌డెస్క్: 18002005533; ఇమెయిల్ ఐడి: helpdesk.evoting@cdslindia.com
సి. ది కంపెనీ సెక్రెటరీ, మెసర్స్ MIC ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.192/బి, ఫేజ్-2, ఐడిఏ చెర్లపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500051; మొబైల్ నెం: 08885552027; ఇమెయిల్ ఐడి: cs@mic.co.in.
ఇ-ఓటింగ్ సూచనల కొరకు, 35వ ఏజిఎం నోటీసుతో పంపిన సూచనలను సభ్యులు అనుసరించవచ్చును మరియు ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏదేని ప్రశ్నలు/ సాధకబాధకల విషయంలో సభ్యులు తరచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూస్) మరియు www.evotingindia.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు వాటాదారుల కొరకు ఇ-ఓటింగ్ యూజర్‌ను పరిశీలించవచ్చును.

For MIC Electronics Limited
సం/-
శ్రీమతి ఎ ఎల్ సౌజన్య
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 26-07-2023.